

చెట్లకొమ్మల తొలగింపు కార్యక్రమంలో కార్పొరేటర్ లచ్చిరెడ్డి

సమస్యల పరిష్కారానికి కృషి : లచ్చిరెడ్డి

వనస్థలిపురం, జనవరి 12(ఆంధ్రజ్యోతి): కాలనీవాసులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని బీఎన్‌రెడ్డినగర్ కార్పొరేటర్ మొద్దు లచ్చిరెడ్డి అన్నారు. బీఎన్‌రెడ్డినగర్ డివిజన్ పరిధిలోని శ్రీపురంకాలనీ ఫేస్-2లో చెట్లకొమ్మలు పెరిగి విద్యుత్ వైర్లతో ఇబ్బందులు పడుతున్నామని కాలనీవాసులు కార్పొరేటర్ లచ్చిరెడ్డికి సమాచారం ఇవ్వడంతో సంబంధిత సిబ్బందితో కలిసి చెట్ల కొమ్మలను తొలగించారు. కార్పొరేటర్ మాట్లాడుతూ కాలనీవాసులు ఎదుర్కొంటున్న సమస్యలను తన దృష్టికి తీసుకవస్తే వెంటనే పరిష్కరిస్తానన్నారు. కార్యక్రమంలో కాలనీవాసులు పాల్గొన్నారు.



సమస్యలు తెలుసుకుంటున్న కార్పొరేటర్ వంగా మధుసూదన్‌రెడ్డి

మారుతీనగర్‌కాలనీలో పర్యటించిన కార్పొరేటర్

చంపాపేట, జనవరి 12(ఆంధ్రజ్యోతి): చంపాపేట డివిజన్ మారుతీనగర్ కాలనీలో శుక్రవారం కార్పొరేటర్ వంగా మధుసూదన్‌రెడ్డి ఆయా శాఖల అధికారులతో కలిసి పర్యటించారు. ఈ సందర్భంగా కాలనీ ప్రతినిధులు పలు సమస్యలను కార్పొరేటర్ దృష్టికి తీసుకెళ్లారు. కార్పొరేటర్ మాట్లాడుతూ కాలనీలో తాగునీటి పైపులైన్, సీసీ రహదారుల నిర్మాణాల కోసం ప్రతిపాదనలు సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో జీహెచ్‌ఎంసీ ఏఈ సురేష్, వర్క్ ఇన్‌స్పెక్టర్ రాజు, జలమండలి అధికారులు, కాలనీ అధ్యక్షుడు రమేష్, ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్‌రెడ్డి, కాలనీ ప్రతినిధులు రఘునందన్‌రెడ్డి, నవీన్‌కుమార్, బలరాంరెడ్డి, జనార్దన్‌రెడ్డి, ఆనంద్‌కుమార్, రాజు పాల్గొన్నారు.

విద్యార్థులు లక్ష్యాలను సాధించాలి : కార్పొరేటర్

సైదాబాద్, జనవరి 12(ఆంధ్రజ్యోతి): విద్యార్థులు కష్టపడి చదివి లక్ష్యాలను సాధించాలని సైదాబాద్ కార్పొరేటర్ కొత్తకాపు అరుణారవీందర్‌రెడ్డి అన్నారు. శుక్రవారం మలక్‌పేట ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాల వార్షికోత్సవానికి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఉన్నతంగా ఎదిగి తల్లితండ్రులకు, గురువులకు మంచిపేరు తీసుకురావాలని కోరారు. అనంతరం ప్రతిభ కనపర్చిన విద్యార్థులకు పురస్కారాలు అందజేశారు. ఈ సందర్భంగా విద్యార్థినుల సాంస్కృతిక కార్యక్రమాలు అందరిని ఆకట్టుకున్నాయి.



బహుమతులు అందజేస్తున్న కార్పొరేటర్ అరుణారెడ్డి

దామాషా ప్రకారం నియామకాలు చేపట్టాలి

రంగారెడ్డి జిల్లా కోర్టులు, జనవరి 12 (ఆంధ్రజ్యోతి): కోర్టులలో ప్రభుత్వం చేపట్టే నియామకాలలో ఎస్సీ, ఎస్టీ, బీసీలకు జనాభా దామాషా ప్రకారం అవకాశం కల్పించాలని సీనియర్ న్యాయవాది జిల్లా రమేష్ కోరారు. రంగారెడ్డి జిల్లా కోర్టులో జరిగిన న్యాయవాదుల సదస్సులో ఆయన మాట్లాడుతూ తెలంగాణలో ఉన్నటువంటి సబ్ కోర్టులు, జిల్లా కోర్టులు, హైకోర్టులలో ప్రభుత్వం నియమించే ఏపీపీ, పీపీ, ఏజీపీ, జీపీ నియామకాలలో జనాభా దామాషా ప్రకారం చేపట్టాలని విజ్ఞప్తి చేశారు. ఈ సదస్సులో న్యాయవాదులు నరసింహుడు, రాజేంద్రప్రసాద్, నలబోలు సత్యనారాయణరెడ్డి, గుర్రం నర్సింహ, ముత్యంచారి, కోటికే రాములు, గడ్డం సాయికృష్ణ, జి.శ్రీనివాసులు, వనం శ్రీకాంత్ పాల్గొన్నారు.



సదస్సుకు హాజరైన న్యాయవాదులు

'చలానాలు చెల్లించి వాహనాలు తీసుకెళ్లండి'

కొత్తపేట, జనవరి 12(ఆంధ్రజ్యోతి) : చలానాలు చెల్లించి, సరైన పత్రాలు చూపి యజమానులు వాహనాలు తీసుకెళ్లాలని ఎల్బీనగర్ ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ డీ.నర్సింగ్‌రావు తెలిపారు. పలు రకాల కేసుల్లో పట్టుబడిన వారికి చెందిన 26 ద్విచక్ర వాహనాలను పీఎస్ ఆవరణలో భద్రపరిచారని యజమానులకు నోటీసుల ద్వారా సమాచారం ఇచ్చామని ఆయన అన్నారు. మరింత సమాచారం కోసం 87126 62446 లో సంప్రదించవచ్చన్నారు.

ప్రయాణికులకు సౌకర్యాలు కల్పించడంలో విఫలం

మన్సూరాబాద్, జనవరి 12 (ఆంధ్రజ్యోతి): సంక్రాంతి పండుగకు ఊర్లకు వెళ్లే ప్రయాణికులకు ఎల్బీనగర్ ఎల్‌పీటీ మార్కెట్ వద్ద సౌకర్యాలు కల్పించటంలో ప్రభుత్వం, టీఎస్‌ఆర్టీసీ విఫలమైందని జీహెచ్‌ఎంసీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్, కార్పొరేటర్ కొప్పుల నర్సింహరెడ్డి విమర్శించారు. ఎల్‌పీటీ మార్కెట్ బస్టాపుల వద్దకు వచ్చిన కార్పొరేటర్ ప్రయాణికులతో మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మూత్రశాలలు, బస్‌షెల్టర్లు లేక ప్రయాణికులు ఇబ్బందులు పడుతున్నారన్నారు. అంతేకాకుండా సైకిల్ ట్రాక్, వాకింగ్ ట్రాక్, ఫూట్‌పాత్ పేరిట రోడ్డుపై నిర్మాణాలు చేయటంతో వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని పేర్కొన్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి ప్రయాణికుల ఇబ్బందులు తొలగించేలా చర్యలు చేపట్టాలన్నారు.



ప్రయాణికులతో మాట్లాడుతున్న కార్పొరేటర్ కొప్పుల నర్సింహారెడ్డి

టీఎస్‌యూటీఎఫ్ సరూర్‌నగర్ మండల కార్యవర్గం

ఎల్బీనగర్, జనవరి 12(ఆంధ్రజ్యోతి): తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్(టీఎస్‌యూటీఎఫ్) సరూర్‌నగర్ మండల కమిటీని శుక్రవారం సరూర్‌నగర్ జడ్పీహెచ్ఎస్ ఉర్దూ మీడియం పాఠశాలలో ఫెడరేషన్ జిల్లా అధ్యక్షుడు కరంటోత్ గోపాల్‌నాయక్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మండల మహాసభలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. నూతన కమిటీ అధ్యక్షుడిగా రామావత్ తావూరియా నాయక్ (జడ్పీహెచ్ఎస్ ఉర్దూ మీడియం, సరూర్‌నగర్), ఉపాధ్యక్షులుగా కే.జంగయ్య (ప్రాథమిక పాఠశాల టీచర్స్‌కాలనీ, బీఎన్‌రెడ్డినగర్), జె. సుజాత (యూపీఎస్, బొమ్మనగండి), ప్రధాన కార్యదర్శిగా జి. మల్లేష్ (ప్రాథమిక పాఠశాల, మల్లికార్జుననగర్), కోశాధికారిగా పి. దినేష్‌కుమార్ (ప్రాథమిక పాఠశాల, మన్సూరాబాద్) ఎన్నికయ్యారు. ఎఫ్‌డబ్ల్యూఎఫ్ కన్వీనర్‌గా రామావత్ తావూరియానాయక్, కార్యదర్శులుగా ఎల్. రాజు, తారక, సురేష్‌కుమార్, పాండు, చంద్రశేఖర్, ఎల్. కరుణ, పి. సుజాత, కేశవులు, ఆడిట్ కమిటీ కన్వీనర్‌గా ఎల్. రాజు, కాంప్లెక్స్ కమిటీ టి. సురేష్‌కుమార్, దినేష్‌కుమార్, సుజాత, జిల్లా కార్యదర్శిగా గణేష్‌కుమార్, జిల్లా ప్రతినిధులుగా అర్జున్‌రెడ్డి, పాండురంగారెడ్డి, సుజాత, రామావత్ తావూరియా నాయక్, మల్లేష్, వేట్ పత్రిక కన్వీనర్‌గా శంకరయ్య, సోషల్ మీడియా కన్వీనర్‌గా సురేష్‌కుమార్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.

యూటీఎఫ్ బాలాపూర్ మండల కార్యవర్గం

సరూర్‌నగర్, జనవరి 12(ఆంధ్రజ్యోతి): టీఎస్‌యూటీఎఫ్ బాలాపూర్ మండల కమిటీని శుక్రవారం మీర్‌పేట్ ప్రాథమికోన్నత పాఠశాలలో ఫెడరేషన్ జిల్లా అధ్యక్షుడు కరంటోత్ గోపాల్‌నాయక్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా జి.శంకరయ్య(జడ్పీహెచ్ఎస్, జిల్లెలగూడ), ఉపాధ్యక్షులుగా ఇ.జోయల్(జడ్పీహెచ్ఎస్, మామిడిపల్లి), పి.నాగమణి(జడ్పీహెచ్ఎస్, జిల్లెలగూడ), ప్రధాన కార్యదర్శిగా డి.ఆంజనేయులు(ప్రాథమికోన్నత పాఠశాల, మీర్‌పేట్), కోశాధికారిగా చెన్నప్పనాయుడు (యూపీఎస్, రంగనాయకుల కాలనీ) ఎన్నికయ్యారు.

సంక్రాంతికి ఆర్టీసీ స్పెషల్ బస్సులు

● ఎల్బీనగర్ పాయింట్‌లో ఆర్టీసీ 6 ప్రత్యేక క్యాంపులు

హయత్‌నగర్, జనవరి 12 (ఆంధ్రజ్యోతి): సంక్రాంతి పండగ వచ్చిందంటే చాలు నగరంలో నివాసం ఉంటున్న లక్షలాది మంది ప్రజలు తమ తమ సొంత ఊర్లకు ప్రయాణం అవుతారు. దీంతో నగర శివారు ప్రాంతాల్లోని విజయవాడ జాతీయ రహదారి రోడ్లు వాహనాలతో కిక్కిరిసి పోతాయి.



సంక్రాంతి నేపథ్యంలో గురువారం నుంచే హయత్‌నగర్ డివిజన్‌కు చెందిన ఆర్టీసీ అధికారులు ఎల్బీనగర్ పాయింట్ వద్ద ప్రయాణికుల కోసం ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. ఆర్టీసీ అధికారులు పండగను దృష్టిలో పెట్టుకుని తెలంగాణ ఆర్టీసీ తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌లోని వివిధ జిల్లాలకు ప్రత్యేక బస్సులు నడిపిస్తుంది. ఈ సంవత్సరం కూడా అన్ని జిల్లాలకు రిజర్వేషన్, నాన్ రిజర్వేషన్ వారి కోసం ప్రత్యేక బస్సులను నడిపిస్తున్నారు.



ఎల్బీనగర్‌లో ప్రయాణికులతో కిక్కిరిసిన బస్టాప్



ఎల్‌బీనగర్‌లో ఏర్పాట్లను పరిశీలిస్తున్న హయత్‌నగర్ డీవీఎం సుచరిత, డిపో మేనేజర్లు

సంక్రాంతి పండగను పురస్కరించుకుని ఎల్బీనగర్ చౌరస్తా వద్ద 6 ప్రత్యేక క్యాంపులు ఏర్పాటు చేశారు. హయత్‌నగర్ డీవీఎం సుచరిత పర్యవేక్షణలో హయత్‌నగర్‌లోని 1, 2 డిపోలు, మిధానీ, ఇబ్రహీంపట్నం, మహేశ్వరం, బండ్లగూడ డిపో మేనేజర్లు క్యాంపుల వద్ద ఉండి ప్రయాణికులను గమ్యస్థానాలకు చేర్పిస్తున్నారు. హైదరాబాద్ నుండి ఖమ్మం, భద్రాచలం, మధిర, కొత్తగూడెం, సత్తుపల్లి, నల్లగొండ, మిర్యాలగూడకు బస్సులు నడిపిస్తున్నట్లు చెప్పారు. క్యాంపు కార్యాలయాల వద్ద ప్రయాణికుల కోసం టెంట్లు, కుర్చీలు, తాగునీరు, లైట్లు, బయోటాయిలెట్లు ఏర్పాటు చేసినట్లు డీవీఎం తెలిపారు. ప్రయాణికుల కోసం 24 గంటల పాటు కార్యాలయంలో అధికారులు అందుబాటులో ఉంటారని డీవీఎం తెలిపారు.



మారుతీనగర్‌కాలనీలో స్వామి వివేకానందకు నివాళులు అర్పిస్తున్న ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి, కాలనీ అధ్యక్షుడు రమేష్, నల్ల రఘుమారెడ్డి



హయత్‌నగర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో వివేకానంద చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పిస్తున్న కళాశాల ప్రిన్సిపాల్ జ్యోత్స్న ప్రభ, జహేదా బేగం, శ్రీనివాస్‌రెడ్డి, విద్యాసాగర్, సురేష్, సుబ్రమణ్యం

ఘనంగా స్వామి వివేకానంద జయంతి

జోన్ బృందం : స్వామి వివేకానంద జయంతిని ఎల్బీనగర్, దిల్‌సుఖ్‌నగర్ జోన్ పరిధిలో శుక్రవారం ఘనంగా జరుపుకున్నారు. ఆయా ప్రాంతాల్లో వివేకానంద విగ్రహాలకు, చిత్రపటాలకు పలువురు పూలమాలలు వేసి నివాళులర్పించారు. చంపాపేట డివిజన్ మారుతీనగర్‌కాలనీలో జీహెచ్‌ఎంసీ పార్కులో వివేకానంద విగ్రహానికి ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. స్వామి వివేకానందను నేటి యువత ఆదర్శంగా తీసుకోవాలని ఎమ్మెల్యే అన్నారు. సైదాబాద్, ఐఎస్‌సదన్, కుర్మగూడ, అక్బర్‌బాగ్ డివిజన్లలో జాతీయ యువజనోత్సవాలు ఘనంగా నిర్వహించారు.

నాగోల్‌లో ర్యాలీ..

నేతాజీ సుభాష్‌చంద్రబోస్ స్పోర్ట్స్ అసోసియేషన్ నిర్వాహకులు లక్ష్మణ్‌గౌడ్, ప్రమోద్‌గౌడ్ ఆధ్వర్యంలో వివేకానంద జయంతిని పురస్కరించుకొని నాగోల్ డివిజన్‌లోని పలు కాలనీల మీదుగా ర్యాలీ నిర్వహించారు.



మలక్‌పేట నల్గొండ చౌరస్తాలో నివాళులు అర్పిస్తున్న కార్పొరేటర్ అరుణరెడ్డి, మాజీ డిప్యూటీ మేయర్ జి.సుభాష్‌చందర్, బీజేపీ జిల్లా అధ్యక్షుడు సురేందర్‌రెడ్డి, వివేక్ వినాయక్, హరిగౌడ్, నర్సింహ



పసుమాములలో వివేకానంద విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పిస్తున్న మున్సిపల్ చైర్‌పర్సన్ స్వప్నచిరంజీవి, కాంగ్రెస్ అధ్యక్షుడు జైపాల్‌రెడ్డి తదితరులు

సివరేజీ, తాగునీటి సమస్య పరిష్కారానికి ప్రతిపాదనలు

చాదర్‌ఘాట్, జనవరి 12(ఆంధ్రజ్యోతి): మలక్‌పేట నియోజకవర్గంలోని ఆరు డివిజన్ల పరిధిలోని తాగునీరు, సివరేజి సమస్యల పరిష్కారానికి రూ.6కోట్లతో ప్రతిపాదనలు తయారు చేసినట్లు మలక్‌పేట ఎమ్మెల్యే అహ్మద్ బలాల తెలిపారు. ఈ మేరకు ఆయన జలమండలి మలక్‌పేట డివిజన్-2 జీఎం మహ్మద్ ఖాదర్ మోహీనుద్దీన్, డీజీఎం షీలారాణి, మేనేజర్లు హష్మత్‌అలీ, ఆనంద్‌రెడ్డి, చంద్రునాయక్, శ్రవణ్‌లతో సమీక్షా సమావేశం నిర్వహించారు. మలక్‌పేట నియోజకవర్గంలోని ముసారాంబాగ్, ఆజంపుర, చంచల్‌గూడ, మలక్‌పేట అక్బర్‌బాగ్, ఓల్డ్‌మలక్‌పేట ఆస్మాన్‌ఘడ్, శాలివాహననగర్, శంకర్‌నగర్ ప్రాంతాల్లో సివరేజీ, తాగునీటి పైప్‌లైన్‌ల నిర్మాణ పనులు కొనసాగుతున్నాయన్నారు. తాజాగా రూ. 3.60కోట్లు సివరేజీ పైప్‌లైన్ నిర్మాణానికి, మరో రూ.2.90 కోట్లు తాగునీటి పైప్‌లైన్ నిర్మాణం కోసం ప్రతిపాదించినట్లు ఎమ్మెల్యే తెలిపారు.



జలమండలి జీఎం ఖాదర్ మోహీనుద్దీన్‌తో సమీక్షా సమావేశంలో ఎమ్మెల్యే బలాల

వివాహిత ఆత్మహత్య

కొత్తపేట, జనవరి 12(ఆంధ్రజ్యోతి): మనస్తాపానికి గురైన వివాహిత ఆత్మహత్యకు పాల్పడిన ఘటన ఎల్బీనగర్ పీఎస్ పరిధిలో చోటు చేసుకుంది. ఎస్‌హెచ్ఓ అంజిరెడ్డి కథనం ప్రకారం.. మన్సూరాబాద్ భవానీనగర్‌లో ఉండే శిరీష(30) భర్త గంరెడ్డి జానారెడ్డి స్వగృహ ఫుడ్స్ వ్యాపారం చేస్తున్నారు. జానారెడ్డి క్రికెట్ బెట్టింగ్‌లో డబ్బులు పెద్ద మొత్తంలో పోగొట్టుకున్నాడు. దీంతో ఆర్థిక ఇబ్బందులు తలెత్తాయి. శిరీష తీవ్ర మనస్తాపానికి గురై ఇంట్లో ఎవరూ లేని సమయంలో చున్నీతో ఫ్యాన్‌కు ఉరేసుకుని ఆత్మహత్యకు పాల్పడింది. సమాచారం అందుకున్న మృతురాలి తండ్రి సంకలమద్ది సుధాకర్‌రెడ్డి నల్లగొండ జిల్లా మాడ్గులపల్లి మండలం తోపుచెర్ల గ్రామం నుంచి మన్సూరాబాద్‌కు చేరుకుని కన్నీరుమున్నీరయ్యాడు. ఆయన ఫిర్యాదుతో పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు. మృతదేహాన్ని ఉస్మానియా మార్చురీకి తరలించారు.



ప్రజయ్ నివాస్ -2లో సంక్రాంతి ముగ్గుల పోటీల్లో రంగవల్లులను పరిశీలిస్తున్న కార్పొరేటర్ పవన్‌కుమార్, కాలనీ ప్రతినిధులు



రంగారెడ్డి జిల్లా కోర్టులలో ముగ్గులు వేస్తున్న మహిళా న్యాయవాదులు



విద్యార్థుల పండ్ల ప్రదర్శనను తిలకిస్తున్న డిప్యూటీ డీఈవోలు రాధాకృష్ణ, నెహ్రూబాబు, ప్రధానోపాధ్యాయుడు అంజనేశ్వర్

ఘనంగా సంక్రాంతి సంబరాలు

చాదర్‌ఘాట్, జనవరి 12(ఆంధ్రజ్యోతి): చంచల్‌గూడలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల కాలాడేరలో సంక్రాంతి సంబరాలు ఘనంగా జరుపుకున్నారు. చార్మినార్, సైదాబాద్ మండలాల డిప్యూటీ డీఈవోలు నెహ్రూబాబు, రాధాకృష్ణ, పాఠశాల ప్రధానోపాధ్యాయుడు అంజనేశ్వర్, పీఆర్టీయూ జిల్లా అధ్యక్షుడు తిరుపతిరెడ్డి, స్కూల్ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయురాలు లక్ష్మి పర్యవేక్షణలో ముందుగా భోగి మంటలు వేసి సంక్రాంతి సంబరాలు ప్రారంభించారు. విద్యార్థులకు ముగ్గుల పోటీలు, పతంగుల పోటీలను నిర్వహించారు. వివిధ రకాల పండ్లను సేకరించి ఏర్పాటు చేసిన ప్రదర్శన ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. నాణేల ప్రదర్శన మరో ఆకర్షణగా నిలిచింది. సంక్రాంతి సంబరాల్లో పాల్గొన్న విద్యార్థులను డిప్యూటీ డీఈవోలు అభినందించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు అమ్మాజీ, జయలక్ష్మి, సుజాత, హృదయమేరీ, నిర్మల, రేష్మ, బాలభవన్ సూపరింటెండెంట్ విజయలక్ష్మి పాల్గొన్నారు.

రంగారెడ్డి జిల్లా కోర్టులలో..

రంగారెడ్డి జిల్లా కోర్టులు : సంక్రాంతి పండుగను పురస్కరించుకుని



భోగి మంటలు వేస్తున్న అధ్యాపకులు, విద్యార్థులు

రంగారెడ్డి జిల్లా కోర్టులలో బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ముత్యాల ముగ్గుల పోటీలు నిర్వహించారు. పోటీల్లో 17 మంది మహిళా న్యాయవాదులు పాల్గొని అందమైన రంగవల్లులను తీర్చిదిద్దారు. పోటీలకు జడ్జీలుగా జ్యోతిరెడ్డి, దీపికలు వ్యవహరించారు.

పల్లవి ఇంజనీరింగ్ కళాశాలలో..

అబ్దుల్లాపూర్‌మెట్ : పెద్దఅంబర్‌పేట్ మున్సిపాలిటీ కుంట్లూర్ పరిధిలోని పల్లవి ఇంజనీరింగ్ కళాశాలలో సంక్రాంతి సంబరాలను శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అధ్యాపకులు, విద్యార్థులు భోగి మంటలు, ముత్యాల ముగ్గులు వేసి ఆకట్టుకున్నారు. కళాశాల చైర్మన్ మల్కా కొమురయ్య, డైరెక్టర్ నవీన్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ ఎంబీ రాజు, ఏవో శ్రీధర్, రాజేందర్, కవిత తదితరులు పాల్గొన్నారు.

సమాచార హక్కు చట్టానికి తూట్లు పొడిచిన బీజేపీ, బీఆర్ఎస్ : కోదండరాం

ఎల్బీనగర్, జనవరి 12 (ఆంధ్రజ్యోతి): ప్రజల చేతిలో పాశుపతాస్త్రంగా ఉండాల్సిన సమాచార హక్కు చట్టానికి కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం, రాష్ట్రంలోని గత బీఆర్ఎస్ ప్రభుత్వాలు తూట్లు పొడిచాయని ప్రొఫెసర్ కోదండరాం ఆవేదన వ్యక్తం చేశారు. కొత్తపేటలోని బాబూ జగ్జీవన్‌రామ్ భవన్‌లో సమాచార హక్కు వికాస సమితి 8వ రాష్ట్ర మహాసభ జరిగింది. ప్రొఫెసర్ కోదండరాం, సమాచార హక్కుకమిషన్ పూర్వ ప్రధాన సమాచార కమిషనర్ వర్రె వెంకటేశ్వర్లు పాల్గొన్నారు. సమాచార హక్కు వికాస సమితి వ్యవస్థాపక అధ్యక్షుడు కృష్ణారెడ్డి, రాష్ట్ర గౌరవ అధ్యక్షుడు కాచం సత్యనారాయణ గుప్త ఆధ్వర్యంలో రూపొందించిన క్యాలెండర్‌ను కోదండరాం, వెంకటేశ్వర్లు ఆవిష్కరించారు. అనంతరం కోదండరాం మాట్లాడుతూ సమాచార హక్కు చట్టం రాజ్యాంగాన్ని, ప్రజాస్వామ్యాన్ని బలోపేతం చేసేందుకు దోహదపడిందన్నారు. ఈ చట్టం ద్వారా ప్రభుత్వంపై ప్రజలకు పట్టు పెరుగుతుందన్నారు. త్వరలో ప్రభుత్వం సమాచార హక్కు కమిషన్‌ను నియమిస్తుందన్న ఆశాభావం వ్యక్తం చేశారు. పూర్వ ప్రధాన సమాచార కమిషనర్ వర్రె వెంకటేశ్వర్లు మాట్లాడుతూ సమాచార హక్కు చట్టం బలోపేతం కోసం రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందన్న ఆశాభావం వ్యక్తం చేశారు. సభలో దైవాధీనం, గోనారెడ్డి, వినోద్‌రెడ్డి, ఖలీల్ పాల్గొన్నారు.



క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న ప్రొ. కోదండరాం, వర్రె వెంకటేశ్వర్లు

దివ్యాంగ యువత స్వావలంబన కోసం సహకరించాలి

కొత్తపేట, జనవరి 12(ఆంధ్రజ్యోతి): దివ్యాంగ యువత స్వావలంబన కోసం అందరూ సహకరించాలని జాతీయ మానవ హక్కుల కమిషన్ (ఎన్‌హెచ్‌ఆర్‌సీ) సభ్యులు ఎస్.విజయభారతి కోరారు. జాతీయ యువజన దినోత్సవం, స్వామి వివేకానంద 161వ జయంతి ఉత్సవాల్లో భాగంగా శుక్రవారం కొత్తపేట మోహన్‌నగర్‌లోని చిన్నారుల ఆరోగ్య, వైకల్యాల అధ్యయన సంస్థ - మానసలో దివ్యాంగ యువత - స్వావలంబనపై సెమినార్ నిర్వహించారు. ముఖ్య అతిథిగా విజయభారతి మాట్లాడుతూ దివ్యాంగ యువకులు నిజాయితీపరులని, కల్మషం లేని వారని అన్నారు. పలు జాతీయ సంస్థలు దివ్యాంగుల హక్కులకు ప్రాధాన్యతనిస్తున్నాయని పేర్కొన్నారు. దివ్యాంగుల్లో నైపుణ్యం ఇతరులకు దీటుగా ఉంటుందని మాజీ ప్రిన్సిపల్ సెక్రెటరీ డా. దాసరి శ్రీనివాస్ అన్నారు. దివ్యాంగుల అవసరాలకు అనుగుణంగా సహాయం అందిస్తామని పల్లవి విద్యా సంస్థల చైర్మన్ మల్కా కొమరయ్య అన్నారు. దివ్యాంగ విద్యార్థులు సాంస్కృతిక అంశాలను ప్రదర్శించారు. కార్యక్రమంలో సంస్థ డైరెక్టర్ మెర్సీ మధురిమ, కార్యదర్శి శ్రీహరి, ప్రత్యేక పాఠశాల ప్రిన్సిపాల్ లక్ష్మి, ఉపాధ్యాయులు, తల్లితండ్రులు పాల్గొన్నారు.

భక్తి శ్రద్ధలతో మాల మార్పిడి వేడుక

కొత్తపేట, జనవరి 12(ఆంధ్రజ్యోతి): ధనుర్మాస ఉత్సవాల్లో భాగంగా స్నేహపురి గోదాసమేత పద్మావతీ వేంకటేశ్వరస్వామి ఆలయ కమిటీ, భక్తులు గోదాదేవి, రంగనాథ స్వామివార్ల మాల మార్పిడి వేడుకను భక్తి శ్రద్ధలతో నిర్వహించారు. గోదాదేవి మందిరం నుంచి పూలమాల తీసుకుని అర్చకస్వాములు భక్తులు మేళతాళాలతో, భక్తిగీతాలు పాడుతూ కోలాటాలాడుతూ ఊరేగింపుగా సమీపంలో అల్కాపురి చౌరస్తాలోని శ్రీకృష్ణ మందిరానికి చేరుకున్నారు. అమ్మవారికి ఆ మాలను అలంకరించి శాస్త్రోక్తంగా ప్రత్యేక పూజలు చేశారు. స్వామివారికి నక్షత్ర హారతి ఇచ్చారు.

అష్టలక్ష్మీ ఆలయంలో..

ఎల్బీనగర్ : వాసవీకాలనీలోని అష్టలక్ష్మీ ఆలయంలో కుడారై ఉత్సవం ఘనంగా నిర్వహించారు. అనంతరం తీర్థగోష్ఠి సమయంలో భక్తులకు తిరుప్పావై పరీక్షలు నిర్వహించారు. ప్రవచన శిరోమణి డాక్టర్ అరుందతి తిరుప్పావై ప్రవచనం చేశారు.



ముసారాంబాగ్‌లోని ఆండాళ్ నిలయంలో గోదారంగనాథస్వామికి కుడారై ఉత్సవాలు నిర్వహిస్తున్న వేదపండితులు

జిల్లా అస్తిత్వం, ఆత్మగౌరవాన్ని కాపాడాలి

● టీపీసీసీ అధికార ప్రతినిధి వెదిరె యోగేశ్వర్‌రెడ్డి

చంపాపేట, జనవరి 12(ఆంధ్రజ్యోతి): రంగారెడ్డి జిల్లా అస్తిత్వం, ఆత్మగౌరవాన్ని కాపాడాలని కోరుతూ గురువారం టీపీసీసీ అధికార ప్రతినిధి వెదిరె యోగేశ్వర్‌రెడ్డితో కలిసి సేవ్ రంగారెడ్డి జిల్లా నిరుద్యోగ కమిటీ సభ్యులు, ప్రభుత్వ ఉపాధ్యాయులు ప్రొ: కోదండరాంకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా యోగేశ్వర్‌రెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర అభివృద్ధితో పాటు ఖజానాకు అత్యధిక ఆదాయ వనరులు జిల్లా అందిస్తుందన్నారు. ప్రభుత్వం ఆర్థిక వనరుల కోసం ప్రతిసారి జిల్లాలోని భూములు విక్రయిస్తున్నారని, ఉద్యోగులు, నిరుద్యోగుల బతుకులు మారడం లేదన్నారు. గత ప్రభుత్వం ఫార్మాసిటీ కోసం రైతుల నుంచి 22ఎకరాల సాగుభూమి తీసుకున్నారని, దీంతో 10వేల మంది చిన్న, సన్నకారు రైతులు వీధిన పడ్డారని అన్నారు. జిల్లాలో అత్యధిక ఎస్ఈజడ్‌లు ఉన్నా స్థానికులకు ఉద్యోగాలు అంతంత మాత్రమేనని అన్నారు. 1978లో జిల్లా ఏర్పడినప్పటి నుంచి రాష్ట్రపతి ఉత్తర్వుల ప్రకారం స్థానిక కోటా 80శాతం, ఓపెన్ కోటా 20 శాతం పాటించకుండా రంగారెడ్డి జిల్లాలో అధిక సంఖ్యలో ప్రభుత్వ ఉద్యోగాలలో స్థానికేతరులను నియమిస్తున్నారని అన్నారు. వివిధ జిల్లాల నుంచి రంగారెడ్డిలోకి అక్రమ బదిలీలు, భార్యాభర్తల బదిలీలు జరుగుతున్నట్లు, 610జీఓ అమలు కావడంలేదన్నారు. రంగారెడ్డి జిల్లాకు జరిగిన అన్యాయంపై సీఎం రేవంత్‌రెడ్డి దృష్టికి తీసుకెళ్లి తగిన న్యాయం జరిగే విధంగా కృషి చేస్తానని కోదండరాం హామీ ఇచ్చినట్లు యోగేశ్వర్‌రెడ్డి తెలిపారు. సేవ్ రంగారెడ్డి జిల్లా కోర్ కమిటీ సభ్యులు బి.మధుకర్‌రెడ్డి, బొడ్డు రవి, శంకర్‌నాయక్, శ్రవణ్‌కుమార్, మహిపాల్‌రెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, సురేష్, రమేష్ గౌడ్, జహంగీర్‌పాషా, నవీన్, చంద్రశేఖర్ పాల్గొన్నారు.